క్లుప్తంగా

ఎమ్మెల్యే టికెట్ కోసం జితేందర్ రెడ్డి దరఖాస్తు

పాలమూరు: నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఏపీ జితేందర్‌రెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో దరఖాస్తు చేసుకున్నారు.
కోయిల్‌కొండ: పేట నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం ఖాజీపూర్‌కి చెందిన పార్టీ రాష్ట్ర యువమోర్చా లీగల్‌సెల్ కన్వీనర్ కేశవ్‌యాదవ్ శుక్రవారం దరఖాస్తు చేశారు.

11 మంత్రి రాక

బాలానగర్: మండలంలోని తిరుమలగిరి వద్ద ఈ నెల 11న బంజారా భవన్ శంకుస్థాపనకు మంత్రి సత్యవతిరాథోడ్, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి విచ్చేస్తున్నట్లు గిరిజన నాయకులు జగన్ తెలిపారు. భవన్ పనులతో పాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని వివరించారు. అదేవిధంగా మాచారం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గిరిజనులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

నేడు విద్యుత్ అంతరాయం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పట్టణంలోని మహేశ్వరి టాకీస్, శ్రీనివాసకాలనీ, పద్మావతి కాలనీ, లక్ష్మినగర్‌కాలనీ, వెంకటేశ్వకాలనీ, మర్లు, టీచర్స్ కాలనీ, షాషాబ్‌గుట్ట, బీకేరెడ్డికాలనీ, న్యూటౌన్, మెట్టుగడ్డ, అరబ్‌గల్లీ, మెట్టుగడ్డ నుంచి న్యూటౌన్ వరకు మెయిన్‌రోడ్డు, ప్రేమ్‌నగర్, బాయమ్మతోట, సద్దల్‌గుండు, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల దాక 33/11 కేవీ టౌన్ 3 సబ్ స్టేషన్‌లో అత్యవసర పరిస్థితుల కారణంగా శనివారం విద్యుత్‌సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. దీంతో పాటు కొత్తచెరువు రోడ్డు, పారిశ్రామిక ప్రాంతం, నవాబ్‌పేట్‌రోడ్డు, మోతినగర్, కొత్తగంజ్, సింహగిరి, మదుగునగర్, మార్కెట్ యార్డు, బోయపల్లిగేట్, ఖలీల్‌చౌక్ ప్రాంతాల్లోనూ, మోటర్‌లైన్, వేపురీగేరి, పాన్‌చౌరస్తా, మదీనా మసీద్, భారత్ టాకీస్, క్లాక్‌టవర్, గణేష్‌నగర్, బాలాజీనగర్, భగీరథకాలనీ, నాగేంద్రనగర్, మధురానగర్లలోనూ కోత ఉండనుందన్నారు.
చిన్నచింతకుంట: కురుమూర్తి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సాంకేతిక లోపం వల్ల అమ్మపురం, కురుమూర్తి, గూడూర్, తిర్మలాపురం గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సురేష్ తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

కోయిల్‌కొండ: సూరారంలో మంగలియాదయ్య అకస్మాత్తుగా మృతిచెందడంతో బాధిత కుటుంబాన్ని నాయీ బ్రాహ్మణసేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పరామర్శించారు. రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, ప్రధానకార్యదర్శి శ్రీనువాసులు, గంగాధర్ ఉన్నారు.
నవాబుపేట: పీసీసీ ప్రధాన కార్యదర్శి అనిరుధ్ రెడ్డి శుక్రవారం కాకర్‌జాల్‌కు చెందిన భీమయ్య అనారోగ్యంతో మృతి చెందగా అంత్యక్రియల కోసం రూ. 5వేలు, రుద్రారంలో శేఖర్ మృతిచెందగా రూ. 5 వేలు బాధిత కుటుంబాలకు అందజేశారు.

అవగాహన అవసరం

అడ్డాకుల: ప్రతి ఒక్కరు తప్పకుండా ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలని ఏపీజీవీబీ మూసాపేట బ్రాంచ్ మేనేజర్ గోపాల్‌నాయక్ పేర్కొన్నారు. బ్యాంకు వద్ద శుక్రవారం ఎంవీ రూరల్ ఫోక్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ కర్నూల్ ద్వారా కళాకారులు బ్యాంకులో ఖాతాదారులకు అందించే సేవల గురించి ప్రజలకు వివరించారు. ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, క్యాషియర్ రవికుమార్ తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

గండేడ్: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని అంగన్‌వాడీ టీచర్ గౌసియా పేర్కొన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం పగిడ్యాల్‌లో అవగాహన కల్పించారు. అనంతరం చిన్న పిల్లలకు ఇసుకతో ఇంగ్లీష్ అక్షరాలు నేర్పించారు.

ఫలితాలను విడుదల చేయాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పీయూ పరిధిలో పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు నిర్వహించి 6నెలలు గడుస్తున్నా ఇప్పటి ఫలితాలు విడుదల కాలేదని ఏబీవీపీ నాయకులు అన్నారు. వెంటనే విడుదల చేయాలని కోరుతూ వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు అర్జున్, కృష్ణ, శ్రీధర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఏరియర్స్‌ను తక్షణమే విడుదల చేయండి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా పరిషత్ పరిధిలోని పాఠశాలల్లో పనిచేసే స్వీపర్లకు ప్రభుత్వం ఇవ్వాల్సిన ఏరియర్స్‌ను తక్షణమే విడుదల చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రాయుడు అన్నారు. ఈ మేరకు జెడ్పీ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఏరియర్స్‌ను ఆపడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. నాయకులు నాగరాజు, నర్సిములు, బాలరాజు, వెంకటేశ్, నర్సిములుగౌడ్ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

మిడ్జిల్: నాయీ బ్రాహ్మణుల ఆత్మగౌరవ సభ ఈనెల 12న హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శివకుమార్ తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో సభ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. యాదయ్య, శ్రీనువాసులు, లక్ష్మయ్య, నర్సింహ, హరికృష్ణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణ పూజలు


చిన్నచింతకుంటలో కృష్ణ జలాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న భక్తులు


వెన్నాచేడ్‌లో..

స్టేషన్ మహబూబ్‌నగర్: శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులుతీరారు. అదేవిధంగా అంబభవానీ దేవాలయం, శ్రీద్వారకమాయి బాబా మందిరంతోపాటు ఇతర ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు చేపట్టారు. జిల్లా కేంద్రంలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాతృశక్తి సంయోజక్ సభ్యులు శివనాగలక్ష్మి, సరిత, అశ్విని, వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, బుచ్చారెడ్డి, శ్రీధర్‌బాబు, శంకర్, హన్మంతు పాల్గొన్నారు.
చిన్నచింతకుంట: శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని మండల కేంద్రంలోని గంగా భవానీ ఆలయంలో అమ్మవారికి ఘనంగా జలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముదిరాజులు జూరాల ప్రాజెక్ట్ నుంచి పవిత్ర కృష్ణజాలాలను తీసుకువచ్చారు. మహిళలు మంగళహారతులతో జలాలకు స్వాగతం పలికారు. మేళతాళాల మధ్య గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అదే విధంగా అమ్మవారికి కుంకుమార్చన చేశారు. అనంతరం అన్నదానం చేపట్టారు.

వనదుర్గాదేవిగా వాసవీమాత

జడ్చర్ల టౌన్: శ్రావణ నాలుగో శుక్రవారం పురస్కరించుకుని పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారిని వనదుర్గగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. సామూహిక కుంకుమార్చన, పల్లకీ సేవ, తీర్థప్రసాదాల వితరణ చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.
గండేడ్: శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా మండలంలోని వెన్నాచేడ్, గండేడ్, కొండారెడ్డిపల్లి, రుసుంపల్లి, పగిడ్యాల్, సల్కర్‌పేట్, పెద్దవార్వాల్ తదితర గ్రామాల్లో ఘనంగా లక్ష్మీపూజలు నిర్వహించారు. సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.


జిల్లాకేంద్రంలోని అంబభవానీ ఆలయంలో..


జిల్లాకేంద్రంలోని వీహెచ్‌పీ కార్యాలయంలో..


జడ్చర్లలో వనదుర్గా దేవి

కనీసవేతనాలు పెంచాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు


దేవరకద్రలో..

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు శుక్రవారం తహసీల్దార్ బ్రహ్మంగౌడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తమను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కనీస వేతనాల కింద తమకు నెలకు రూ.26వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే ఈనెల 11 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పద్మ, అనురాధ, ఇందిర, శాంతకుమారి, వెంకటేశ్వరమ్మ, భగవద్గీత, భారతి తదితరులు ఉన్నారు.
దేవరకద్ర: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు శుక్రవారం సీడీపీఓ శైలశ్రీకి సమ్మె నోటీసు ఇచ్చారు. ఎస్ కురుమూర్తి, లక్ష్మీదేవమ్మ, రాఘవేంద్రమ్మ, పుష్పలత, సత్తెమ్మ, నిర్మల, సరస్వతి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తహసీల్దార్ శ్రీనివాస్‌కు సైతం తమ సమ్మెనోటీసు అందజేశారు.

చెన్నకేశవస్వామి కల్యాణం



అడ్డాకుల: కొమిరెడ్డిపల్లిలో శుక్రవారం లక్ష్మీచెన్నకేశవస్వామి కల్యాణం కనులపండువగా నిర్వహించారు. సర్పంచ్ సాయిరెడ్డి, వెంకటమ్మ దంపతులతో పండితులు హోమం చేపట్టారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. శనివారం తెల్లవారుజామున రథోత్సవం, సాయంత్రం జాతర ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బగ్గి కృష్ణయ్య, కమలమ్మ, ఆలయ కమిటీ చైర్మన్ లింగారెడ్డి, ధర్మకర్తలు కళాధరాచారి, మాధవచారి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుప్పలు తెప్పలుగా ప్లాస్టిక్ వ్యర్థాలు!


వ్యర్థాలను తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: వినియోగించిన పాలథీన్, ప్లాస్టిక్ కవర్లు, గ్లాసులు, సీసాలు తదితరాలను స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని ఒకవైపు మున్సిపల్ అధికారులు సూచిస్తున్నా ప్రయోజనం దక్కడం లేదు. కొందరు స్థానికులు వీటిని యథేచ్ఛగా సమీపంలోని డ్రెయినేజీలు, పెద్ద నాలాలలో పడేస్తున్నారు. దీంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వరదతో పాటు ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు పట్టణంలోని వివిధ నాలాల ద్వారా కుప్పలు తెప్పలుగా కొట్టుకొస్తున్నాయి. ఇవి ఏకంగా పెద్దచెరువు చుట్టూ ఉన్న వరద కాల్వలలోకి చేరి పేరుకుపోగా.. శుక్రవారం ఉదయం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తొలగించేందుకు నానా తంటాలు పడ్డారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి : ఎమ్మెల్యే ఆల



దేవరకద్ర: బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి పథంలో నడుస్తోందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాగారం, నార్లోనికుంట్లకు చెందిన ఇతర పార్టీల నాయకులు అన్నాసాగర్‌లో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.
అడ్డాకుల: మహ్మదుస్సేన్‌పల్లికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, ఖిల్లాఘనపురం బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, సీనియర్ నాయకుడు పండుగ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో.. మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సమక్షంలో కార్యక్రమం జరిగింది. ఉపసర్పంచ్ విజయకుమార్, చెన్నారెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైకల్యం అభివృద్ధికి అవరోధం కాదు


దివ్యాంగులతో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: అంగవైకల్యం విద్యార్థుల అభివృద్ధికి అవరోధం కాదని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం సమావేశ మందిరం వద్ద దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మట్లాడారు. నాణ్యమైన విద్యపొందడానికి విద్యార్థులు కృషి చేయాలని, మానసిక, శారీరక ఎదుగుదలతో మంచి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. మండలానికి ఒక ప్రతిభ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక అవసరాలు గల వారికి విద్య అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీఈఓ రవీందర్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సిములు, సీఎంఓ బాలుయాదవ్, ఏఎంఓ శ్రీనివాస్, గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలి

మిడ్జిల్: గ్రామాల్లో ఓటరు జాబితాలో తప్పులు లేకుండా బీఎల్‌ఓలు క్షుణ్ణంగా పరిశీలించాలని తహసీల్దార్ రాజ్‌నాయక్ సూచించారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆర్‌ఐ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.
మహమ్మదాబాద్: చెంచులు, గిరిజనులు తమ ఓటును తప్పకుండా వినియోగించుకోవాలని తహసీల్దార్ యేసయ్య అన్నారు. చిన్నాయపల్లిలో చెంచులకు ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. సర్పంచ్ మధులత, ఆర్‌ఐ యాదయ్య పాల్గొన్నారు.

కార్మికులను పర్మినెంట్ చేయాలి

జడ్చర్ల టౌన్: సీఎం కేసీఆర్ హామీ ప్రకారం ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు స్థానిక మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్‌కు వినతిపత్రం సమర్పించారు. తొమ్మిది ఏళ్లు గడిచినా పర్మినెంట్ చేయటం లేదని వాపోయారు. పట్టణ అధ్యక్షుడు కృష్ణ, కార్మికులు గిద్దశంకర్, దేవమ్మ, విజయ్‌కుమార్, యాదయ్య, విద్యాసాగర్, రాజు, అరుణ్, నర్సమ్మ పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

జడ్చర్ల టౌన్: మాచారం సమీపంలో ఆదివారం నిర్వహించనున్న నియోజకవర్గ బీఆర్‌ఎస్ యూత్ వింగ్ సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి శుక్రవారం పరిశీలించారు. సమావేశానికి వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని నాయకులకు సూచించారు. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాచారం సర్పంచ్ రవీందర్‌రెడ్డి, వార్డుకౌన్సిలర్లు, యూత్ వింగ్ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు.


చిన్నదర్పల్లిలో వేడుకలు

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

జడ్చర్ల టౌన్: బాలకృష్ణ భక్త సమాజం ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయం వద్ద శుక్రవారం సాయంత్రం ఉట్ల కార్యక్రమం నిర్వహించారు. ఉట్టి కొట్టేందుకు యువకులు పోటీపడ్డారు. విఘ్నేశ్వర రాజు విజయం సాధించగా ఆర్యవైశ్య సంఘాల నాయకులు అభినందించి సత్కరించారు. సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ ఆధ్వర్యంలో జడ్చర్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శ్రీకృష్ణ గోపిక వేషాధారణ పోటీలు నిర్వహించారు. ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
హన్వాడ: శ్రీకృష్ణభగవానుడు లోకకల్యాణార్థం ఉద్భవించిన వారని త్రైతసిద్ధాంత ప్రబోధకుడు, జిల్లాఅధ్యక్షుడు నాగ్యానాయక్ పేర్కొన్నారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా శుక్రవారం చిన్నదర్పల్లిలో ఊరేగింపు చేపట్టారు. మాజీ ఎంపీటీసీ బుచ్చన్న, శ్రీనివాసులు, వెంకటేష్, లక్ష్మయ్య, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు మద్దతుగా నిలవాలి

మిడ్జిల్: యువత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి మద్దతుగా నిలవాలని ఎంపీపీ సుదర్శన్ సూచించారు. ఈనెల 10న జడ్చర్లలో నిర్వహించ తలపెట్టిన బీఆర్‌ఎస్ యువజన సదస్సు ఏర్పాట్లపై శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు పాండుయాదవ్, నాయకులు బాల్‌రెడ్డి, బాలు, జంగారెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.
నవాబుపేట: జడ్చర్ల సమీపంలో జరిగే యువజన సదస్సును విజయవంతం చేద్దామని బీఆర్‌ఎస్ యూత్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా వస్తున్నారని వివరించారు. జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, వైస్‌ఎంపీపీ సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

'దాడులను ఖండిస్తున్నాం'

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: విద్యారంగ సమస్యలపై పోరాటం చేతకాక, పోరాడే వారిపై ఏబీవీపీ నాయకులు దాడి చేయడం సరైన పద్ధతి కాదని, సంగారెడ్డిలో జరుగుతున్న ప్లీనరీ సమావేశాలను అడ్డుకోవడాన్ని ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు తెలంగాణ చౌరస్తాలో నిరసన చేపట్టారు. కార్యదర్శి ప్రశాంత్ పథకం ప్రకారం రాళ్లు, కర్రలతో దాడి చేశారని, కావాలని గొడవ సృష్టించారని తెలిపారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అధ్యక్షుడు భరత్, ఈశ్వర్, నందు పాల్గొన్నారు. సంగారెడ్డిలో ఎస్ఎఫ్ఐ నాయకులపై దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని నాయకులు డిమండ్ చేశారు. కార్యక్రమంలో అజీమ్, దేవానంద్, రాఘవేంద్ర, రేణు, భాస్కర్ పాల్గొన్నారు.

సమాజంలో మొదటిస్థానం గురువుదే


హన్వాడలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం

హన్వాడ: విద్యార్థికి జీవితాన్ని ప్రసాదించేది ఉపాధ్యాయుడేనని మండల ప్రత్యేకాధికారి, జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలపరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా, మండలస్థాయికి ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించారు. ఎంపీపీ బాల్‌రాజు, తహసీల్దార్ కిష్యానాయక్, ఎంపీడీఓ ధనుంజయగౌడ్, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ వెంకటయ్య, కోఆప్షన్ మెంబర్ మన్నన్, మండల విద్యాధికారి రాజునాయక్, జీహెచ్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.
మహమ్మదాబాద్: సమాజంలో మొదటిస్థానం గురువుదేనని పీఆర్‌టీయూ అధ్యక్షుడు విజయానంద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులను పూల మాలలతో, శాలువాలతో సత్కరించారు. సర్పంచ్ పార్వతమ్మ, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.
మహబూబ్‌నగర్ రూరల్: జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఎదిర ఉన్నతపాఠశాల గజిటెడ్ హెచ్‌ఎం హేమచంద్రుడిని శుక్రవారం సన్మానించారు. ఈ రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాగరి వెంకటస్వామి అవార్డు తీసుకోవడంతో హేమచంద్రుడికి మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. విద్యార్థుల బతుకులు మార్చేందుకు మరింత కృషి చేయాలని కోరారు. మరెన్నో రివార్డులు, అవార్డులు స్వీకరించాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి అరేందర్, జిల్లా అధికార ప్రతినిధి రవికుమార్, జిల్లా కార్యదర్శి ఈశ్వర్ పాల్గొన్నారు.

సత్తాచాటిన నంచర్ల విద్యార్థులు


జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

మహమ్మదాబాద్: మండలస్థాయిలో శుక్రవారం నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్ 14 బాలుర విభాగంలో నంచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల విభాగంలో నంచర్ల గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటిస్థానంలో నిలిచారు. అదేవిధంగా అండర్ 17 బాలుర విభాగంలో నంచర్ల ప్రభుత్వ ఉన్నతపాఠశాల, బాలికల విభాగంలో నంచర్ల గురుకుల విద్యార్థులు మొదటిస్థానంతో సత్తాచాటారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయికి ఎంపికైన వారికి ప్రశంసా పత్రాలను అందించారు.

12నుంచి మండలస్థాయి పోటీలు

హన్వాడ: మండలకేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 12,13వ తేదీల్లో మండల స్థాయి ఎస్‌జీఎఫ్-2023 క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ బాల్‌రాజు, మండల విద్యాధికారి రాజునాయక్ శుక్రవారం ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. రెండు రోజుల పాటు జరిగే పోటీల్లో మొదటిరోజు కబడ్డీ, రెండవ రోజు వాలీబాల్, ఖోఖో నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ ఆధార్‌కార్డు, పాఠశాల బోనాఫైడ్‌ను తీసుకుని రావాలన్నారు.

యాదవుల సంక్షేమమే ధ్యేయం


గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కోయిల్‌కొండ: యాదవుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం శేరివెంకటాపూర్, చిన్నలింగల్‌చేడ్ గ్రామాల్లో 12మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని 173 మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కృష్ణయ్యయాదవ్, పశువైద్యసిబ్బంది రేవంత్, వెంకట్ నాయకులు పాల్గొన్నారు.

గొర్రెల దాణా పంపిణీ

దేవరకద్ర: మండలంలోని గొర్రెల లబ్ధిదారులకు శుక్రవారం దాణా పంపిణీ చేశారు. మండల పరిషత్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి పాల్గొన్నారు. గొర్రెల పెంపకం దారులు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఎంపీఓ శ్రీనివాస్‌రెడ్డి, పశువైద్యాధికారి జీషన్‌అలీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.

వెంటనే రెగ్యులరైజ్ చేయాలి



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నిరసన చేపట్టారు. జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ నుంచి ఎల్లమ్మ గుడి వరకు బోనాల ఊరేగింపు చేపట్టారు. ఎమ్మెల్సీ కవిత చిత్రపటం వద్ద వడిబియ్యం పోశారు. శ్రీనివాస్, చంద్రశేఖర్‌గౌడ్, యాదగిరి, ఇంతియాజ్ పాల్గొన్నారు.

అక్రమ ఇసుక సీజ్



చిన్నచింతకుంట: అల్లిపురం ఊకచెట్టు వాగు నుంచి అమరచింత మండలంలోని ధర్మపురం, ఆత్మకూర్ మండలం పిన్నంచెర్ల తదితర గ్రామాలకు చెందిన 12 ఎద్దుల బండ్ల ద్వారా శుక్రవారం అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ఎస్ఐ శేఖర్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. తహసీల్దార్ కృష్ణయ్య ఎదుట బైండోవర్ చేశారు. ఘటన స్థలానికి ఆర్ఐ తిరుపతయ్య చేరుకుని ఇసుకను సీజ్‌చేశారు. ఐదు ట్రాక్టర్లకు సమానమైన ఇసుక ఉన్నట్లు తెలిపారు.

ఆయుర్వేద వైద్యంపై అపోహలు వద్దు



అడ్డాకుల: మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఆయూష్‌శాఖ ద్వారా వృద్ధులకు ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మండల ఆయుర్వేద వైద్యురాలు లావణ్య వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులను అందజేశారు. వృద్ధాప్యంలో ఉన్న వారు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఇంటి వద్ద తగిన పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు. ఆయుర్వేద వైద్యంపై అపోహలను వీడాలని సూచించారు. దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదంలో మంచి మందులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.